



గురువులు


సాయి బాబా

ఎవరీ సాయి ?








సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి. కనుక తమవంతుగా భక్తి,జ్ఞాన ప్రచారార్ధం మహానుభావులైన **తెలుగు భక్తి** వెబ్ సైట్ వారు ఉచితంగా విలువైన గ్రంధాలను ఆన్ లైన్ ద్వారా eBOOK(PDF) రూపంలో అందిస్తున్నారు. వారు చేస్తున్న జ్ఞాన యజ్ఞానికి సాయి రామ్ కూడా తమవంతుగా సహాయం చేసే కార్యక్రమంలో భాగంగా వారి గ్రంధాలను సాయి రామ్ ద్వారా కూడా అందచేస్తున్నాము, ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం చేసిన ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in),మైక్రోసాఫ్ట్ సైట్(http://www.microsoft.com) వారికి కూడా మేము ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) **తెలుగు భక్తి** వారి వెబ్ సైట్: http://www.telugubhakti.com/
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంధ వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt


ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము.

SaiRealAttitudeManagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయి నాథ పాద సమర్పణమస్తు *

తెలుగు భక్తి వారి వెబ్ సైట్:

http://www.telugubhakti.com/



అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ఎవరీ సాయి ?

– కోటంరాజు శ్రీనివాసరావు

ఎవరీ సాయి?

ప్రప్రథమముగా విఘ్నేశ్వరుడగు, శ్రీ సరస్వతీ మాతనగు, బ్రహ్మావిష్ణుమహేశ్వరులగు, మా గృహదేవతయగు, సద్గురువగు మా సాయినాథునికి, వారి పాదములకు ప్రణమిల్లుతు –

యే యథామాం ప్రపద్యంతే తాంస్తథైవ భజామ్యహమ్...

(భగవద్గీత 4వ అధ్యాయం – 11వ శ్లోకము)

అర్థం :– ఎవరు, ఏ రూపములో నన్ను ఆరాధిస్తారో ఆ రూపముతోనే దర్శనమిస్తాను అని భావం.

సాయిబాబాను ఎవరు ఏ రూపములో ఆరాధిస్తారో ఆ రూపముతోనే దర్శనమిచ్చారని ఎన్నెన్నో సంఘటనలు శ్రీసాయిసచ్చరిత్రలో ఋజువగుచున్నవి.

సాయిబాబా ఎవరు ? అన్న ప్రశ్నకు మూడు విధాలుగా సమాధానము చెప్పవచ్చునని సాయిసచ్చరిత్రలో వున్నది.

1. సాయిబాబా ఒక పిచ్చి ఫకీరు
2. సాయిబాబా యోగి
3. సాయిబాబా భగవంతుడని.

బాబా ఒకసారి భక్తులతో ఇలా అన్నారు.

“మీరెక్కడ నున్నప్పటికి, ఏమిచేసినప్పటికి నాకు తెలియునని బాగుగా జ్ఞాపకముంచుకొనుము. నేనందరి హృదయముల పాలించువాడను, అందరి హృదయములలో నివసించువాడను, ప్రపంచమందు చరాచర జీవకోటి నావరించియున్నాను. ఈ జగత్తును నడిపించువాడను, సూత్రధారిని నేనే. నేనే జగన్మాతను, త్రిగుణముల సామరస్యమును నేనే. ఇంద్రియచాలకుడను నేనే. సృష్టి స్థితి లయకారకుడను నేనే. ఎవరైతే తమ దృష్టి నావైపు త్రిప్పెదరో వారికే హానిగాని, బాధగాని కలుగదు. ఎవరైతే నన్ను మరిచెదరో వారిని మాయ శిక్షించును. పురుగులు, చీమలు, దృశ్యమాన చరాచరజీవకోటి అంతయు నా శరీరమే, నా రూపమే”.

సాయిబాబా సాక్షాత్ భగవంతుడే అని అర్థమవుతుంది. (జగనాథుడు మరియు జగన్మాత కూడా). మరి మానవ శరీరముతో వున్నారే ? మానవునిలా ప్రవర్తించారే? మానవుడిలా మరణించారే? మరి దేవుడని ఎలా నమ్మము? అంటారు కొందరు.

యదా యదాహి ధర్మస్య

గ్లానిర్భవతి భారత

అభ్యుత్థానమ ధర్మస్య

తదాత్మానం సృజామ్యహమ్

(భగవద్గీత, నాల్గవ అధ్యాయం, 7వ శ్లోకం)

అర్థం :- ధర్మమునకు హాని కలిగినప్పుడు, అధర్మము పెరిగినప్పుడు నన్ను నేను సృజించుకొందును. సాకారరూపముతో ఈ లోకమున అవతరింతును.

పరిత్రాణాయ సాధూనాం

వినాశాయచ దుష్కృతామ్

ధర్మసంస్థాపనార్థాయ

సంభవామి యుగే యుగే

(4వ అధ్యాయం, 8వ శ్లోకం, భగవద్గీత)

అర్థం :- సత్పురుషులను పరిరక్షించుటకై, దుష్టులను రూపుమాపుటకై, ధర్మమును సుస్థిరమొనర్చుటకు నేను ప్రతియుగమునందును అవతరించుచుందును.

ఒక మహాపురుషుని అవతారంనకు కారణం లేదా లక్ష్యము ఆయా యుగముల అవసరాలకు పరిమితమై ఉంటుంది. కావుననే శ్రీకృష్ణపరమాత్మ భవిష్యత్‌కాలమున అవతార ప్రయోజనాలను కూడా తన దృష్టిలో పెట్టుకొనే, భగవానుడు ఆయాకాలములలో ఆయా అవసరాలను, లోకకళ్యాణమునకు, అవతారములు ఎత్తెదనని పై శ్లోకమునకు అర్థముగా తీసుకోవాలి.

కలియుగమున ధర్మము ఒకే పాదంపై నడుస్తున్నది.

సాయిబాబా ఒక పిచ్చిఫకీరుగా వచ్చి యోగిలా కనబడుతూ, వైరాగ్యముతో ప్రవర్తిస్తు భగవంతుడిగా దర్శనమిస్తూ దైవలీలలను ఎన్నో చూపారు.

95 సం॥ల వయస్సుగల గౌలిబువా అను వృద్ధభక్తుడు బాబా వైపు చూచి ఇట్లనెను. "వీరు పండరీనాథుని అవతారమే. అనాథలకొరకు, బీదలకొరకు వెలసిన కారుణ్యమూర్తి".

కాకాసాహెబు దీక్షిత్‌కు బాబా విఠలదేవుని రూపమున దర్శనమిచ్చెను. బాబా తన గుండెపై చేయివేసుకొని "ఠాకూర్‌నాథ్ యొక్క ఠాకూర్ పట్టణము, విఠల్ యొక్క పండరీపురము శ్రీకృష్ణుని ద్వారకపట్టణము శిరిడీలోనే ఉన్నవని, ఎవరు ద్వారకకు పోవలసిన అవసరం లేదని, శ్రీకృష్ణుడు ఇక్కడే ఉన్నాడు. భక్తితో కీర్తిస్తే అవతరించు"ననెను.

గంగా యమునల సంగమమైన ప్రయాగను సాయిబాబా రెండు పాదముల బొటను వ్రేళ్లనుండి కాలువలలాగా పారెను. ఆ దివ్యదర్శనమును సాయి భక్తుడైన దాసగణు తన కళ్ళారా చూచెను.

సాయి అయోనిజసంభవుడు. బాబా జన్మగురించి గాని, జన్మస్థలమును గురించి, వారి తల్లిదండ్రులను గురించి ఎవరికి ఏమియు తెలియదు. మరి పిచ్చి ఫకీరుగా, యోగిగా ఎలా

పరిగణించగలము. సాయి సాక్షాత్తు భగవంతుడే. 16 ఏండ్ల బాలుడిగా, బ్రహ్మజ్ఞానిగా కనిపించారు శిరిడీలో.

చిలుము వెలిగించుటకు నిప్పు, గుడ్డ, దానిని తడుపుటకు నీళ్లు కావలెను. తన వద్దనున్న ఇనుప చువ్వను భూమిపై మొదగా నిప్పు వచ్చెను. సటాకాతో నేలపై కొట్టగా నీరు వచ్చెను. పంచభూతాలకు అతీతుడు, తన వాక్కుతో, తన చేష్టలతో కావలసినప్పుడు ఆపి, తెప్పించే శక్తిసామర్థ్యాలు మానవునికి వుండునా? అసంభవము ! ఆయన భగవంతుడే.

మహాళ్సాపతి మొట్టమొదటగా బాబాను చూసి "దయచేయుము సాయి" అని స్వాగతము పల్కెను. అప్పటినుండి సాయిగా పిలువబడ్డారు. శ్రీరామకృష్ణపరమహంస, కర్తాభజాసంప్రదాయస్థులు సాధకులను ప్రవర్తకులు, సాధకులు, సిద్ధులు, సిద్ధసిద్ధులుగా వర్గీకరిస్తారని వారిలో సిద్ధసిద్ధులను వారిని **'సాయి'** అని పెర్కొంటారని సాయి పిదప వేరే స్థితి అంటూ ఏమీ లేదని అటువంటివారు భగవంతుని దర్శించుటయే గాక ఆయనతో ఎప్పుడు మాట్లాడతారని, పరహంస చెప్పారు.

బాబా చాలా సందర్భాలలో ఆకాశమున చూస్తూ ఏదో మాట్లాడుతూ ఉండేవారట. మరి ఆయనే భగవంతుడైతే, భగవంతుని దర్శించడమేమిటి? భగవంతునితో మాట్లడటం ఏమిటి? అనే ప్రశ్న వస్తుంది.

శ్రీరాముడు పరబ్రహ్మమైనను సీతకై అంతగా ఏల విలపించెను? ఎందువలనంటే అతడే తన మాయచే విశ్వమును సృష్టించి, నడిపించుచున్నాడు. అజ్ఞానులగు మనము గుర్తించలేము శ్రీరామునిలో అవిద్య? అసంభవము! మానవునిలా అవతరించిన నారాయణుడు, మానవునిలాగా ప్రవర్తించి మాయకు కట్టుబడినట్లు ప్రవర్తించి, నటించి లోకులను మాయామత్తులో ముంచినాడు. అలాగే సాయి సాక్షాత్తు భగవంతుడే. కాని మానవునిలా నటించి, మాయ చూపాడు.

దైవీ హ్యేషా గుణమయీ
మమ మాయా దురత్యయా
మామేవ యే ప్రపద్యంతే
మాయామేతాం తరంతితే.

(భగవద్గీత, 7వ అధ్యాయం, 14వ శ్లో॥)

అర్థం :- నా మాయ త్రిగుణాత్మకము, అలౌకిమైనది. ఇది అధిగమించుటకు సాధ్యము కానిది. నిరంతరము నన్నే భజించువారు ఈ మాయను అధిగమనించి సంసార సముద్రమునుండి బయటపడగలరు.

అక్కల్ కోటకర్ మహారాజుగారి భక్తుడు బాయికృష్ణాజీ అలిబాగ్‌కర్‌కి స్వామి స్వప్నములో దర్శనమిచ్చి, "ప్రస్తుతము శిరిడీ నా నివాసస్థలము. అచ్చటికి పోయి నీ పూజ మొనరింపుము" అనెను. శిరిడీ సాయి అక్కల్‌కోట్‌కర్ రాజే. మారి అక్కల్‌కోట మహారాజ్ శ్రీ దత్తభాగవానుడని గురుచరిత్రలో ఋజువైవున్నది. అంటే శిరిడీ సాయి సాక్షాత్ దత్తభగవానుడే. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల కలయిక అవతారమే. దీని జ్ఞాపకార్థముగా పాదుకలు 1912వ సం॥లో శిరిడీలో వేపచెట్టు క్రింద ప్రతిష్ఠించిరి.

ఈనాటికి మనం చూడవచ్చును.

సాయిబాబా మసీదులో వుండేవారు నీళ్ళను పోసి దీపాలను వెలిగించారు. నీళ్ళతో దీపాలు వెలగడమా ! ఎవరీ సాయి ! ఇంకెవరు సాక్షాతు భగవంతుడే !

భోక్తారం యజ్ఞతపసాం
సర్వలోక మహేశ్వరమ్
సుహృదం సర్వభూతానాం
జ్ఞాత్వామాం శాంతిమృచ్ఛతి

(భగవద్గీత, 5వ అధ్యాయము, 29వ శ్లో॥)

అర్ధం : – భగవంతుడు యజ్ఞములకును, తపస్సులకును భోక్త. సమస్త లోకమునకును అధిపతి. సమస్త ప్రాణులకును ఆత్మీయుడు. ప్రేమస్వరూపుడు. దయ, కరుణామయుడు.

బాబా తన భక్తుల శ్రేయస్సుకై ఇలా అనెను. “నా భక్తుని ఇంటిలో అన్నవస్త్రములకు ఎప్పుడు లోటుండదు. నాయందే మనస్సు నిలిపి భక్తిశ్రద్ధలతో మనఃపూర్వకముగా నన్నే ఆరాధించువారి యోగక్షేమములను నేను చూచెదను” అనెను. శ్రీకృష్ణుడు కూడా గీతలో ఇలాగే చెప్పియున్నారు. సాయి సాక్షాత్ నారాయణుడే. అందుకే బాబా శ్రీరామనవమి ఉత్సవము బ్రహ్మాండముగా శిరిడీలో జరిపించేవారు. బాబా మసీదులో ఊయలు కట్టించేవారు. ఆ మరుసటి దినమే శ్రీకృష్ణజననమునాడు పాటించు కాలాహుండి అని ఉత్సవము జరిపించేవారు మరియు గొప్ప మహమ్మదీయ ఫకీరుల గౌరవార్థము చందన ఉత్సవము జరిపించేవారు. ఒకే దినమున పగలు హిందువులచే జెండా ఉత్సవము, రాత్రులందు మహమ్మదీయులచే చందనోత్సవము ఏ ఆటంకములు లేకుండా ప్రశాంతముగా జరిపించేవారు. సాయి రామ్, రహీమ్ కూడా అని అల్లా ఆయనే. దేవుడు ఆయనే, అనంతుడు ఆయనే. వారు ఒక్కొక్కసారి హిందువువలె, మరొక్కసారి ముసల్మానువలె ప్రవర్తించేవారు. కులమతం లేనివారు. కబీరే నా మతం, భగవంతుడే నా కులం అన్నారు.

సాయిబాబాకు యోగములన్నియు (యోగాభ్యాసములు) కూడా తెలియును. తన శరీరముల అవయవములను వేరు చేసేవారు. వేర్వేరు స్థలములలొ విడిచిపెట్టేవారు. ఇది మానవునికి సాధ్యమా! అసాధ్యము ! సాయి భగవంతుడే!

అనన్యాశ్చింతయంతో మాం యేజనాః పర్యుపాసతే
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్

(భగవద్గీత 9వ అధ్యాయం 22వ శ్లోకం)

అర్ధం :– పరమేశ్వరుడైన నన్నే నిరంతరం అనన్య భక్తితో చింతన చేయుచు నిష్కామ భావముతో సేవించువారి యోగక్షేమములను నేనే వహించుచుందును.

1910వ సం॥న దూరదేశమున ఒక కుమ్మరి భార్య కొలిమి తిత్తులను ఊదుచుండెను. ఆమె భర్త పిలవగానె ఒడిలో బిడ్డ సంగతి మరిచెను. ఆ బిడ్డ మండుచున్న కొలిమిలో పడెను. అదే సమయమున,

ఆ రోజు దీపావళి పండుగ, బాబా ధునివద్ద కూర్చుండి, ధునిలో కట్టెలువేస్తు, ఒక్కసారిగా తన చేతిని ధునిలో పెట్టి, చేయి కాల్చుకుని తన్ను నమ్ముకున్న భక్తుల బిడ్డ ప్రాణాన్ని రక్షించెను.

పత్రం పుష్పం ఫలం తోయం
యోయే భక్త్యా ప్రయచ్ఛతి
తదహం భక్త్యుపహృతమ్
అశ్నామి ప్రయతాత్మనః

(భగవద్గీత 9వ అధ్యాయం, 26వ శ్లోకం)

అర్థం :- నిర్మలబుద్ధితో, నిష్కామ భావముతో పరమభక్తునిచే సమర్పింపబడిన పత్రముగాని, ఫలముగాని, జలముగాని నేను ప్రీతితో ఆరగింతును.

సాయి భిక్ష చేసేవారు. దొరికిన భిక్షాన్నమును కుక్కలు, పిల్లులు, కాకులకు కూడా పెట్టేవారు. భక్తితో అర్పించినది ఏదైనా సాయి స్వీకరించేవారు. కనుక బాబాకు అర్పించిన పిదప మనం భుజించవలెను. బాబా ఇంటింటికి వెళ్ళి భిక్ష చేయుటకు కారణం ఆ ఇంటివారికి వారు చేయవలసిన కర్మను గుర్తుకుతెచ్చుటకు. మరియు తన భక్తుడైన వాడు ఏదైనా సమర్పించవలెనని మరచినచో జ్ఞాపకము చేయుటకు గ్రహించి, ఆశీర్వదించుటకు చేసెడివారు. శిరిడీలో వుండి తన భక్తురాలి ఇంట బాంద్రాకు పోయి తలుపుతాళం వేసివున్నను ఎలాగో గదిలోనికి ప్రవేశించి తినుటకు ఏమి లేకపోవుటచే మళ్లీ తిరిగి వచ్చానని ఆ యింటి ఇల్లాలైన ఆత్మారాముని భార్యతో సాయి పలికినాడు ! వెంటనే అక్కడ (బాంద్రాలో) పూజలో లోటు జరిగినదని తల్లీకొడుకులు గ్రహించిరి. శిరిడీలో వుండి బాంద్రాకు ఆ క్షణంలో పోయివచ్చెను. మానవునికి సాధ్యమా ! ఎవరీ సాయి ! ఆహా సాక్షాత్ భగవంతుడే !

ఒకసారి శిరిడీలో గొప్ప తుఫాను వస్తే బాబా మసీద వద్ద నిలబడి "ఆగు, నీ కోపము తగ్గించు" అన్నారు. వర్షము తగ్గిపోయెను. ఇంకొకసార ధునిలోని మంట లేచినప్పుడు, సటాకతో స్తంభంపై కొడుతూ 'దిగు, దిగు, శాంతించు" అన్నారు.

తన వాక్కుతో, చేతలతో ఆపెను. అంత శక్తి మానవుడికుండునా? సాయి భగవానుడే !

సాయి కొందరి వద్ద దక్షిణ అడిగేవారు. కొందరి వద్ద దక్షిణ ఇచ్చినా తీసుకొనేవారు కాదు! వైరాగ్యము కలుగుటకు, దానము నేర్పుటకై ఆ విధముగా దక్షిణ అడిగేవారు కాని, ఆ సర్వేశ్వరుడికి ధనంతొ ఏమి పని ? పైగ సాయి తీసుకున్న ధనమంతా శిరిడీలోని దేవాలయముల మరమత్తు, పునః ప్రతిష్ఠ ఖర్చులకు, బీదలకు అన్నదానమునకై వినియోగించేవారు. వారికై ఏమీ కూడా వాడుకోలేదు. వారు సమాధి చెందిన సమయానికి ఆయన వద్ద 7 రూ॥లు మాత్రమే మిగిలినది. పైగా బాబా మసీదులో వెలిగించిన ధుని, కూడా మానవుడు ఎప్పుడో అప్పుడు ధునిలో కట్టెలాగా బూడిదగా మారక తప్పదని వైరాగ్యమును గుర్తుచేయుటకై చూపేవారు. ఆ ధునిలోని బూడిదతో ఎన్నో రోగాలను అక్కడ వచ్చిన భక్తులకు నివారణ చేసేవారు. అప్పుడు వెలిగించిన ఆ ధుని ఈ రోజుకి మసీదులో వెలుగుతూనే ఉంది. ఈనాటి ఆ ధుని ఊధిని తీసుకుంటె ఎన్నో వ్యాధులు తగ్గుతున్నాయి. మరి ఆ భగవంతుడి లీల

ఎంత గొప్పదో కదా !

బాబా తన్ను నమ్ముకున్న భక్తుల యొక్క ఆపదలను, రాబోవు ప్రమాదములను ముందే సూచించి వాటినుండి కాపాడినారు. పాముకాట్లనుండి కూడా ముందుగా తెలిపి వారిని కాపాడినారు.

కొందరు భక్తుల మతగ్రంథములను పారాయణ చేయుటకు బాబా చేతికిచ్చి బాబాపవిత్రము చేసిన పిమ్మట వానిని పుచ్చుకొనెడివారు. ఒకసారి బాబా శ్యామాకు విష్ణుసహస్రనామ పుస్తకాన్ని ఇచ్చి ఇట్లనెను. "ఒకప్పుడు నేను మిగుల బాధ పడితిని, నా హృదయము కొట్టుకొనెను. నా జీవితము అపాయంలో నుండెను. అట్టి సందిగ్ధ స్థితి యందు నేను ఈ పుస్తకమును నా హృదయమునకు హత్తుకొంటిని. అది నాకు గొప్ప మేలు చేసెను. అల్లాయే స్వయముగా వచ్చి బాగుచేసెనని అనుకొంటిని. అందుకే దీనిని నీకిచ్చుచున్నాను. దీనిని కొంచెము ఓపికగా చదువుము. రోజుకు ఒక నామము చదివినను మేలు కలుగజేయును" అని శ్యామాకు చెప్పి బహుకరించెను. బాబా సాక్షాత్తు నారాయణుడే అనుటకు ఇదే నిదర్శనం. అలాగే బాపుసాహెబ్ జోగుకు గీతారహస్యమను పుస్తకంలోని పేజీలను త్రిప్పి తన జేబునుండి 1 రూ॥తీసి పుస్తకముపై పెట్టి పూర్తిగా చదివిన మేలు జరుగునని ఆశీర్వదించి ఇచ్చెను. బాబా నారాయణుని అవతారమే ! అలాగే ఖపర్దే భార్యకు 'రాజారామ్' అను మంత్రమును జపించమనెను.

యే యథామాం ప్రపద్యంతే తాం స్తదైవ భజామ్యహమ్
మమ వర్త్మానువర్తంతే మనుష్యాః పార్థసర్వశః

(భగవద్గీత 4వ అధ్యాం, 11వ శ్లోకం)

అర్థం :- ఎవరు ఏ రూపంలో నన్ను ఆరాధిస్తారో, ఆ రూపంలోనే దర్శనమిస్తాను.

మనుష్యులందరూ వివిధ రీతులలో నా మార్గమునె అనుసరింతురు.

డాక్టరు పండిత్ గురువు రఘునాథ్ మహరాజ్, ధోపేశ్వరనివాసి, బాబాని తన గురువుగా భావించి, సాయి నుదుటిపై చందనము పూసెను.

మమలతదారు తన స్నేహితుడగు డాక్టరుతో శిరిడీకి వచ్చినప్పుడు ఆ డాక్టరుకి ఇష్టదైవమైన శ్రీరామచంద్రుని గద్దెపై కూర్చుని ఉన్నట్లు కనిపించారు. సాయి భగవానుడే.

మేఘశ్యాముడు అను భక్తుడు సాయిని శివుని అవతారముగా భావించి, ఒక మకర సంక్రాంతినాడు బాబా శరీరమునకు చందనము పూసి గంగానదీజలములతో అభిషేకకము చేసెను. శరీరమంత నీరు పోసినను తల మాత్రమే తడిసినది కానీ బాబా శరీరము పొడిగా నుండెను. మరి సాయి సాంబశివుడని కూడా ఋజువైనది. మహావిష్ణువుకు, శివునకు, శ్రీరామునికి, శ్రీకృష్ణునికి భేదమేలేదని తెలియజేయుటకే సాయి అలా దర్శింపచేయ తలచినారు. పరమాత్మ ఒక్కడే.

మేఘశ్యాముడు శివభక్తుడు కాబట్టి సాయిశివునిలా దర్శనమిచ్చారు.

మామలత్‌దారు స్నేహితుడగు డాక్టరు రామభక్తుడు. బాబా వారికి శ్రీరాముడివలె దర్శనమిచ్చారు.

కాకాసాహెబుకు విఠల్ భగవానుని దర్శనమిచ్చారు. 1916వ సం॥న రామదాసి పంథాకు చెందిన మద్రాసు భజన సమాజం ఒకటి ఒకసారి శిరిడీకి వచ్చి భజన చేసెను. అందులో యజమానురాలు రామభక్తురాలు. ఆనాటి మధ్యాహ్నహారతి జరుగుచుండగా బాబా ఆమెకు శ్రీరాముని వలెన దర్శినమిచ్చారు. అలాగే ఒకసారి సాయి మారుతిగా, మరొకరికి దత్తుడిగా తన భక్తులకు దర్శనమిచ్చారు. ఎవరు ఏ రూపములో ఆరాధిస్తే ఆ రూపంలోనే దర్శనమిస్తారు శ్రీ సాయిభగవానుడు. నాసిక్ జిల్లాలో కాకాజీవైద్యఅనువాడు సప్తశృంగి దేవతకు పూజారి. అతడు అనేక కష్టములు పాలైనప్పుడు మనశ్శాంతిని పోగొట్టుకొనినప్పుడు తనను కాపాడమని ఆ దేవిని వేడుకున్నుడు ఆనాటి రాత్రి ఆ దేవత స్వప్ననందు కనిపించి "బాబా వద్దకు పొమ్మని, నీ మనస్సు శాంతి వహించు"నని పల్కెను.

అంతకాలే చమామేవ
స్మరన్ ముక్త్వా కలేవరమ్
యః ప్రయాతి సమద్భావం
యాతి నాస్త్యత్ర సంశయః

(భగవద్గీత 8వ అధ్యాయం, 5వ శ్లో॥)

అంత్యకాలమున నందైనను నన్నే స్మరించుచు దేహత్యాగము చేసినవాడు నన్నె పొందును.

విజయానంద్ అను భక్తుడు శిరిడీలో వున్నప్పుడు అతనికి మృత్యువు సమీపించినదని గ్రహించిన సాయిబాబా అతనితో భాగవతమును పారాయణము, రామవిజయము పారాయణము చేయించెను. రెండు పారాయణముల అనంతరము అతను ప్రాణములను విడిచెను.

బాలారామ్ మాన్కర్ శిరిడలోన బాబా పాదముల నాశ్రయించి వారి సలహాతో నడుచుకుంటు బాబా సముఖమున ప్రాణములను విడిచెను. తాత్యా సాహెబ్ నూల్కర్ తన చివరి సమయమున మత గ్రంథములను చదివి బాబా పాదతీర్థమును త్రాగి, ప్రాణములు వీడెను. అలాగే మేఘుడు మరియు ఒక పులి కూడా బాబా సమాధి చెందుటకు ఏడు రోజుల ముందు బాబాను చూస్తు ప్రాణములను విడిచెను.

నానాసాహెబు చందోర్కర్ వేదాంతము బాగా చదివిరి. భగవద్గీతను వివిధ వ్యాఖ్యానములతో చదివిరి. బాబాకి సంస్కృతము తెలియదని అతని అభిప్రాయం. ఒకసారి

"తద్విద్ధి ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా.........."

(భగవద్గీత 4వ అధ్యాయం, 34వ శ్లోకం)

మనస్సులో చదువుతున్నప్పుడు బాబా ఆ శ్లోకం అతనికి బోధపడినదా లేదా అని అడిగిరి. దాని ప్రతిపదార్థము వ్యాకరణము మరియు అర్థము విశదీకరించమనెను సాయి. సాయిభగవానుడు వేసిన ప్రశ్నలకు నానా సరియైన సమాధానము చెప్పలేకపోయెను. అతని గర్వమణిగెను. సాయిబాబా ఇట్లు వ్యాఖ్యానించెను. "జ్ఞానుల ముందు ఉత్త సాష్టాంగదండప్రణామము చేసినచో సరిపోదు. సర్వస్య శరణాగతి చేయవలెనని ఊరక ప్రశ్నించుట చాలదని నిజంగా తెలిసికొని దానిచే మోక్షము పొందుటకు

ఆధ్యాత్మికాభివృద్ధికిగాని అడుగవలెను. మరియు సేవ యొక్క ప్రాముఖ్యతను కూడ వర్ణిస్తు ఆ శ్లోకం యొక్క యదార్థాన్ని శ్రీకృష్ణభగవానుడలా వర్ణించారు. ఎవరీ సాయి సాక్షాత్ భగవానుడే కదా !

1886వ సంవత్సరంలో సాయిబాబా ఒకసారి ఒక మార్గశిరపౌర్ణమి నాడు తమ ఉబ్బసవ్యాధియొక్క నివారణకోసం వారి ప్రాణములను పైకి తీసుకొనిపోయి సమాధిలో ఉంచవలెనని తలచిరి. తన భక్తుడగు మహల్సాపతితో ఇట్లనెను. "నా శరీరమును మూడు రోజుల వరకు కాపాడుము. నేను తిరిగివచ్చి నట్లయితే సరి లేని ఎడల పాతి పెట్టమని చెప్పెను. ఆ రాత్రి పది గంటలకు బాబా ఊపిరి నిలిపెను. ప్రాణము పోయినట్లుండెను. మహల్సా తన తొడపై మూడు దినములట్లే బాబా శరీరము నుంచి కాపాడెను మూడవ రోజు తెల్లవారు ఝామున సుమారు మూడు గంటలకు బాబా శరీరములో ప్రాణమున్నట్లు ఊపిరి ఆడెను. దీనిని బట్టి బాబా మానవుడా ? మరి యెవరు? ఎవరీ సాయి!!! జనన మరణమలకతీతమైన అవతారమని సాక్షాత్తు భగవంతుడే !

సాయి భక్తుడై శ్రీబాపు సాహెబ్ బుట్టి, నాగ్‌పూర్ కోటీశ్వరుడు. శిరిడీలో సకుటుంబంగా నుండెడివాడు. శిరిడీలో సొంత భవనముండవలెనని తలచెను. ఒకసారి సాయి స్వప్నంలో కనబడి "ఒక వాడను, మందిరముతో సహా నిర్మించమనెను". వెంటనే పని మొదలుపెట్టి చుట్టు గదులుండి మధ్యలో ఒక విశాలమైన గదిలో శ్రీకృష్ణుని ప్రతిమను ప్రతిష్ఠించవలెనని వారికి తోచెను. బాబా దానికి సమ్మతించెను. పని పూర్తి అయ్యెను.

శ్రీకృష్ణవిగ్రహము తయారుకాకమునుపే బాబా జబ్బుపడెను. వారు కాయాము విడుచుటకు ముందు "నన్ను రాతి మందిరములో నుంచుము(బూటివాడ)" అనెను. మురళీధరుని కొరకు నిర్ణయించిన స్థలమునందు బాబాను సమాధి చేసిరి. సాయినాథుడే మురళీధరుడనె అర్థము గ్రహించవలెను. సాయిబాబా తన ప్రాణాలను వదులుటకు గల కారణము తన భక్తుడగు తాత్యాకోతే పాటిలు మరణాన్ని తప్పించుటకై అని కనిపించెను. సాయి 1918 అక్టోబర్ 15వ తేది మంగళవారము, మధ్యాహ్నము 2.30 ని॥లకు తన భౌతిక శరీరమును విడిచెను. పవిత్రమైన రోజు, ముఖ్యమైన పండుగ విజయదశమి రోజున, మంగళవారం రోజున బాబా ఎన్నుకొన్నారు. అంబయైన, సాంబశివుడైన ఒకరే. పరమాత్మ ఒక్కరే. సకల దేవతాస్వరూపడు శ్రీసాయిమహారాజు.

సర్వభూతస్థ మాత్మానం
సర్వభూతాని చాత్మని
ఈక్షతే యోగ యుక్తాత్మా
సర్వత్ర సమదర్శనః

భగవద్గీత 6వ అధ్యాయం 29వ శ్లోకం

అర్థం :- అన్నిట్లోను సమభావంతో వర్తించే యోగి సర్వప్రాణులలోను తనను గాంచుతాడు. అట్లే తనలోనే అన్ని ప్రాణులను చూస్తాడు. ఆత్మాను పరమాత్మలో లగ్నం చేసే యోగి సకల భూత కోటిలోను పరమాత్మ స్వరూపాన్ని గాంచగలడు.

నేననగా ఎవరు? అని సాయిబాబా ఎన్నో సార్లు చెప్పారు. సాయిబాబా ఇలా అన్నారు "నన్ను వెదకుటకు నీవు దూరముగాని, మరెచ్చటకుగాని వెళ్ళనక్కరలేదు. నీ నామము నీ ఆకారము విడిచినచో నీలోనే గాక అన్ని జీవులలోను, చైతన్యము లేదా అంతరాత్మ కలదని అదే నేను. దీనిని నీవు గ్రహించి, నీలోనే గాక అన్నింటిలోను చూడుము. దీనిని నీవభ్యసించినచో సర్వవ్యాపకత్వమనుభవించి నాలో ఐక్యము పొందెదవు.

జననమే లేనప్పుడు మరణమెక్కడ? సాయి మరణించలేదు. సమాధిలో నిద్రిస్తున్నారు. యోగనిద్రలో వున్నారు. ఎవ్వరైన మనస్ఫూర్తిగా భక్తితో, ప్రేమతో, ఆర్తితో చేతులు చాచి శరణువేడినచో వారిసమస్యలకు సాయి సమాధి నుండి సమాధానం పలుకుతారు. ఎవరీ సాయి ? సర్వజీవుల లోను ఆత్మగా, ఆత్మయె పరమాత్మగా, ఆ పరమాత్మయే శ్రీసాయిగా కోట్లాది కోట్ల ప్రాణులు ఎన్నో సాయిరూపాలుగ, ప్రపంచమంత సాయి, ప్రపంచమే సాయిగా వెలుగుతూనే వున్నారు.

పశ్యామిదేవాం స్తవ దేవ దేహే
సర్వాం స్తథా భూత విశేష సంఘాన్
బ్రాహ్మణమీశం కమలాసనస్థమ్
శ్రీఋషీంశ్చ సర్వానురగాంశ్చదివ్యాన్

(భగవద్గీత, 15వ అధ్యాయం, 11వ శ్లోకం)

ఓ దేవాధి దేవా నీ విరాట్ రూపము నందు సకల దేవతలును, నానా విధ ప్రాణికోటిని, కమలాసనుడైన బ్రహ్మను, మహాదేవుడైన శంకరుని, సమస్త ఋషులను దివ్య సర్పములను చూచుచున్నాను.

సకల దేవతా స్వరూపుడే శ్రీసాయినాథుడు.

- కోటంరాజు శ్రీనివాసరావు
స్ట్రీట్.నెం. 19,
ఇంటి నెం. 1-9-129/16/1/బి/3,
మెగాసిటీ నెం. 2857
రామ్‌నగర్, హైద్రాబాద్ - 500 020.
సెల్ : 98484 38884
93468 23570